# పూలే దంపతుల చరిత్రను పాఠ్య పుస్తకాల్లో పెట్టాలి

- మాలీ సంఘం జాతీయ అధ్యక్షుడు సుకుమార్
- ఘనంగా సావిత్రిబాపూలే జయంతి



బెజ్జూర్: పూలే దంపతులకు పూలమాల వేస్తున్న మాలీ సంఘం నాయకులు

బెజ్జూర్, జనవరి 3 : సామాజిక అభివృద్ధికి పాటుపడి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతులుగా తమ సామా జిక వర్గ అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసి జీవితాలనే సమాజానికి అంకితం చేసిన పూలే దంపతుల చరిత్రను పాఠ్య పుస్తకాల్లో పెట్టాలని మాలీ సంఘం జాతీయ అధ్యక్షుడు పెట్కులె సుకుమార్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మాలీ సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించిన క్రాంతి జ్యోతి సావిత్రిబాపూలే జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. అంతకుముందు మాలీ సంఘం వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లోని మాలీసంఘం భవనం నుంచి సబ్ స్టేషన్ సమీపంలోని పూలే దంపతుల విగ్రహాల వరకు భార్యీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండలాధ్యక్షుడు ఆదె అశోక్ మాలీ సంఘం జెండాను ఎగుర వేశారు. అనంతరం నాయకులు పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జాతీయ అధ్యక్షుడు మాట్లాడు తూ, మాలి కులస్తులు సమాజికంగా, ఆర్థికంగా, రాజకీయ పరంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే అందరూ చదువుకోవాలని సూచించారు. కస్తుర్బాగాంధీ గురుకులాలకు సావిత్రి పూలే గురుకుల విద్యాలయాలుగా పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 23 ఏళ్లుగా పోరాడుతున్న తమ సామాజిక వర్గాన్ని ఎస్టీ హోదాను కల్పించాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రగతి భవన్‌కు జ్యోతిభాపూలే పురు పెట్టినందుకు మాలి సామాజిక వర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు సుకుమార్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యాంరావును మండల మాలీ సంఘం వారు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుర్నులే మెంగాజి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌత్రె గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు కొట్రంగి రామకృష్ణ, మండలాధ్యక్షుడు ఆదే అశోక్, ఉపాధ్యక్షుడు సెండె బాబురావు, మండల నాయకులు, గ్రామ సంఘాల అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**• ఆసిఫాబాద్‌లో..**

ఆసిఫాబాద్, జనవరి3 : మహిళలకు అదర్శ ప్రాయురాలు సావిత్రీబాయి పూలే అని మాలీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగోషే శంకర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్ క్రాస్ రోడ్డు వద్ద మహాత్మాజ్యోతిరావుపూలే చౌక్ వద్ద భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళ అంటే ఇంటికే పరిమితం కాదని సమాజహితం కోసం కూడా పాటుపడుతుందని నిరూపించిన మహనీయురాలని కొనియాడారు. నేటి మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోని అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్‌రావు, నాయకులు తిరుపతి, సోమయ్య పాల్గొన్నారు.

**• వాంకిడి మండలంలో..**

వాంకిడి,జనవరి 3: స్త్రీ విద్యకు నాంది పలికిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని మాలీ సంఘం మండలాధ్యక్షుడు వాడై బాబురావు అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మాలీ సంక్షేమ సంఘం కార్యాలయ ఆవరణలో పూలే దంపతుల విగ్రహాలకు సంఘం నాయకులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి శేండే వాసు,మాలి సంఘం ఉపాధ్యక్షుడు సోనూర్లే రగురం, మాలి సంఘం మండల కోశాధికారి బెండరే కృష్ణజీ, ప్రచార కార్యదర్శి సెండే సుధాకర్, యువజన మండలాధ్యక్షుడు మొహర్లే అశోక్, జిల్లా సంయుక్త కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

**• రెబ్బెన మండలంలో..**

రెబ్బెన, జనవరి 3: ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పరితపించిన అక్షరజ్యోతి, సమాజంలో రుగ్మతలను రూపుమాపడం కోసం విశేష కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని రెబ్బెన ఎంపీడీవో పరికిపండ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, పలు గ్రామాల్లో బుధవారం సావిత్రిబాయిపూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె మాధవి, వడ్డె శాంత, శ్యాంరావు, ఉపసర్పంచ్ మాధవి, లేతన్‌గూడ హెచ్ఎం దొడ్డిపట్ల రవికుమార్, ఉపాధ్యాయులు మనోహర్, సాయికృష్ణ పలువురు ఉన్నారు.

**• గోలేటిలో**

గోలేటిటౌన్‌షిప్ బస్టాండ్ వద్ద భగత్ యూత్ ఆధ్వర్యంలో జ్ఞానజ్యోతి చదువుల తల్లి భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించినట్లు భగత్‌యూత్ అధ్యక్షుడు కేసరి కిషన్‌గౌడ్ పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మద్దెల సురేందర్ రాజు, వివిధ పార్టీల నాయకులు దాసరి సాంబగౌడ్, నామాల సుధాకర్, డాక్టర్ మనోహర్ రెడ్డి, కొట రాజయ్య, తోట తిరుపతి, సాగర్, యాదగిరి లతో పాటు పలువురు ఉన్నారు.

**• కాగజ్‌నగర్‌లో..**

కాగజ్‌నగర్, జనవరి 3 : కాగజ్‌నగర్ మండలంలోని రాస్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు ఏటూకూరి శ్రీనివాస్, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం కాగజ్‌నగర్ సెక్టర్ అధ్యక్షుడు జయదేవ్ ఆధ్వర్యంలో మండలంలోని కోసినిలోని సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని పెట్రోల్ పంపు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు శివప్రసాద్, మూర్తి, నర్సయ్య, సుభాశ్, తాజోద్దిన్, పురుషోత్తం, ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రాజయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**• కెరమెరి మండలంలో..**

కెరమెరి, జనవరి 3: సావిత్రబాయి పూల్లే జయంతిని మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాలీ సంక్షేమ సంఘం నాయకులు మహాత్మా జ్యోతిబా పూల్లే, సావిత్రిబాయి దంపతుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే, మాలీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు కావుడే తులసీరాం, నాయకులు ఆదే శబ్యూంరావ్, కోట్రంగే తిరుపతి, సెండే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**• కౌటాల మండలంలో..**

కౌటాల, జనవరి 3 : మండల కేంద్రంలో బుధవారం విద్యార్థులు, మాలీ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటాలతో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పూలే దంపతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.

**• జైనూర్ మండలంలో..**

జైనూర్, జనవరి 3 : మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద మాలీ సంఘం, డా.బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు సోన్‌కాంబ్లే సిద్ధార్థ్ సావిత్రి బాయి పూలే సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో పెట్‌కులె, రమాకాంత్ డా.బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు సోన్‌కాంబ్లే సిద్ధార్థ్, నాయకులు ఘటనాకర్, నిఖిల్, సూరజ్, కాంబ్లే అశోక్ పాల్గొన్నారు.

**• మహిళా విద్యాభివృద్ధికి కృషి**

పెంచికల్ పేట్, జనవరి 3: మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఉద్యమ పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా మండలంలోని పలు కార్యాలయాల్లో జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయు లు యాదగిరి, బడేసాబ్,సుజాత,లక్ష్మి,నగేశ్, భారతి, శ్రీధర్, విజయ్, రమాదేవి, సాదియా, సాయి తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

**• దహెగాం మండలంలో..**

దహెగాం, జనవరి3 : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని కస్తూర్బా గురుకుల విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా సావిత్రిబాయి పూలే గొప్ప ఆదర్శమూర్తి అని కొనియాడారు.ఆమె జీవిత విశేషాలను వివరించారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో ఎస్పో రిజ్వాన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌లో..

వాంకిడిలో..

కౌటాలలో..

# అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

సిర్పూర్(యు) : దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎంపీడీవో మధుసూదన్

సిర్పూర్(యు) జనవరి 3 : ప్రజాపాలన గ్రామసభల్లో అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో మధుసూదన్ అన్నారు. బుధవారం మడలంలో మహగంవ్, పముల వాడ, నేట్నూర్, ధన్నోర తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ఉద్దేశాలను వివరించారు. అదేవిధంగా గ్యారెంటీలకు చెందిన దరఖాస్తులను అందజేశారు. అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆయనతో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శులు కనక అవినాష్, సొయం దేవ్‌రావ్, రాజన్న తదితరులు ఉన్నారు.

**• ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం**

చింతలమానేపల్లి , జనవరి 3: మండలంలోని బాలాజీ అనుకోడ, గంగాపూర్ గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని తహసీల్దార్ నాగరాజుగౌడ్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ అభయ హస్తం 6 గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రత్యేకాధికారి తహసీల్దార్ నాగరాజుగౌడ్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మస్కుర్ అలీ, సర్పంచ్ రౌతు సుజాత, గోమాజి విలాస్, ఉప సర్పంచ్ భాగ్య, ఏఈవో శ్రీలత, జూనియర్ అసిస్టెంట్ పెంటు, పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్, అశోక్, ఆర్ఐ జాఫర్, నాయకులు రౌతు అశోక్, శేఖర్, డుబ్బుల పోషన్న, డోకె నందు, ఉమేశ్, ఎమ్మాజీ పురుషోత్తం పాల్గొన్నారు.

**• అందరి దరఖాస్తులు స్వీకరించండి**

వాంకిడి,జనవరి 3: ప్రజాపాలన గ్రామసభలో ప్రజలందరి దరఖాస్తులను స్వీకరించాలని తహసీల్దార్ రహీమొద్దీన్ అన్నారు. బుధవారం మండలంలోని సామెల గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ఉద్దేశాలను ప్రజలకు చదవి వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మారుతి,పంచాయతీ కార్యదర్శి విలాస్,వివిధ శాఖల అధికారులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మాట్లాడుతున్న రెబ్బెన మండల మహిళా నాయకురాళ్లు

రెబ్బెన, జనవరి 3: హైదరా బాద్‌లోని తెలంగాణభవన్‌లో బుధవారం నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల సమావేశానికి మండలం నుంచి పలువురు ప్రజా ప్రతినిధు లు , నాయ కులు తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు పొటు శ్రీధర్ రెడ్డి, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేమూర్ల సంతో శ్, సింగిల్ విండో చైర్మన్ కార్నాథం సం జీవ్ కుమార్, వైస్ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు చెన్న సోమశేఖర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ అజ్మీర బాబురావు, మాజీ సర్పంచ్ తోట లక్ష్మణ్, మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్ పర్లపల్లి వనజ, మాజీ వైస్ చైర్‌పర్సన్ కుందారపు శంకరమ్మ, బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, నాయకులు వోల్వోజి వెంకటేశంచారి, పద్మ పలువురు ఉన్నారు.


నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now

★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.

NT-319403-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

GST 5% వర్తించును

కరీంనగర్: 91827 77676, నల్గొండ: 91827 77679

హన్మకొండ: 91827 77671, 91827 77677


# ఆధ్యాత్మికతపై అవగాహన కల్పించాలి

పెంచికల్‌పేట్ : గ్రామాల వారీగా అక్షింతలు పంపిణీ చేస్తున్న అర్చకులు

పెంచికల్‌పేట్, జనవరి 3: గ్రామాల్లో ఆధ్యాత్మికతపై ప్రజలకు అవగాహన కల్పించాలని శ్రీరామ సేవా సమితి వ్యవస్థాపకుడు వేణుగోపాల్, ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగం కన్వీనర్ రంగస్వామి అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లూరు (కొత్తగూడ) అభయాంజనేయ స్వామి ఆలయంలో 12 గ్రామ పంచాయతీల ఆలయ కమిటీ సభ్యులకు అయోధ్య పూజిత అక్షింతలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు, గ్రామస్తులు, మహిళలను ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 22న అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి సంకీర్తనలు చేయాలని సాయంత్రం ప్రతి ఇంట్లో 5 దీపాలను వెలిగించుకోవాలని సూచించారు. మీ గ్రామాల్లో ప్రతి ఇంటికి శ్రీరాముని అక్షంతలను, అయోధ్య రామ మందిరం ఫోటో, కరపత్రం అందజేయాలని పేర్కొన్నారు. ముందుగా అయోధ్య పూజిత అక్షింతలకు వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవ య్య, ఎల్కపల్లి ఆలయ అర్చకులు విష్ణు తేజ ఆచార్యులు, లోడ్పల్లి ఆలయ అర్చకులు ఉదయ్ కిరణ్ సర్పంచ్‌లు జాజిమొగ్గ శ్రీనివాస్, చంద్రమౌళి గ్రామపెద్దలు సత్యనారా యణ, భాస్కర్, నాగన్న, మధుకర్, భుజం గరావు, రామన్న, రాజేశ్వర్, మహేశ్, వెంకన్న, విశ్వేశ్వర్, బండన్న, వివిధ గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కాగజ్‌నగర్ : కల్యాణ లక్ష్మి చెక్కు అందిస్తున్న సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు

కాగజ్‌నగర్, డిసెంబర్ 3 : కాగజ్‌నగర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కాగజ్‌నగర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 76 మందికి చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సమస్యలు పరిష్కరించాడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెద్దవాగు నుంచి సురక్షితమైన మంచినీరు సరఫరా త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఆనంతరం పట్టణంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సిబ్బంది క్రాంతి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడోత్సవాల్లో సత్తా చాటాలి

- గిరిజన సంక్షేమశాఖ డీడీ రమాదేవి

రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్తున్న బస్సును ప్రారంభిస్తున్న డీడీ రమాదేవి

ఆసిఫాబాద్, జనవరి 3 : రాష్ట్రస్థాయి క్రీడోత్సవాల్లో సత్తా చాటాలని జిల్లా గిరిజన సంక్షేమశాఖ డీడీ రమాదేవి క్రీడాకారులకు సూచించారు. ఈనెల 4 నుంచి 6 వరకు భద్రాది కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని జరగనున్న రాష్ట్రస్థాయి ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు క్రీడోత్సవాల్లో పాల్గొనేందుకు బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ క్రీడా పాఠశాల నుంచి ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా జోన్– 4 విద్యార్థులు ప్రత్యేక బస్సులో బయలుదేరారు. బస్సును జెండా ఊపి ప్రారంభించిన డీడీ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి క్రీడల్లో ట్రోఫీ కైవసం చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో రాణించేందుకు విద్యార్థులను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అథ్లెటిక్స్, వాలీబాల్, కోకో కబడ్డీ, ఆర్చరీ, టెన్నికాయిట్, చెస్, క్యారం పోటీల్లో బాలికలు 124, బాలురు 124 మంది పాల్గొన నుండగా వీరికి 40 మం ది ఎస్కార్ట్‌గా వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు వెళ్లినట్లు గిరిజన క్రీడా అధికారి బండ మీనారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో ఉద్దవ్, జీసీడీవో శకుంతల, మంచిర్యాల జిల్లా గిరిజన క్రీడా అధికారి బండ జీవరత్నం, సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయుడు మధుసూదన్, పేట సెక్రటరీ కృష్ణ మూర్తి, లక్ష్మణ్, శిక్షకులు విద్యాసాగర్, అరవింద్, తిరుమల్, వివిధ పాఠశాలల నుంచి ఎస్కార్ట్ గా వచ్చిన 30 మంది వ్యా యామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్స్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

కెరమెరి, జనవరి 3: మండలంలోని కొలాం ఝరి గ్రామంలో బుధవారం సికిల్ సెల్స్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఏఎన్ఎం మైనుబాయి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి ప్రజల రక్త నమూనాలతో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముందుగా కొలాం తెగ గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. ఆమె వెంట ఆరోగ్య పరివార్ ఏహెచ్ఈ కాంబ్లే కిరణ్, ఆశ వర్కర్ సీడాం గుండుబాయి ఉన్నారు.

## రేషన్‌కార్డు కోసం దరఖాస్తు ఫారం రాలేదు

వాంకిడి,జనవరి3:ప్రజాపాలనలో రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకొనే ప్రజలు ప్రభుత్వం నుంచి ఎటువంటి దరఖాస్తు ఫారాలు రాలేదని, ఎవరూ కూడా మీ సేవ జిరాక్స్ సెంటర్‌లో డబ్బులు ఖర్చు చేసి కొనుగోలు చేయవద్దని వాంకిడి మండల తహసీల్దార్ రహీమొద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్‌కార్డు అవసరం ఉన్న లబ్ధిదారులు ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న దానికి ఒక్క తెల్ల కాగితంపై రేషన్‌కార్డు అవసరం ఉందని, ప్రజాపాలన దరఖాస్తులకు జత చేస్తే సరిపోతుందన్నారు. దరఖాస్తు ఫారాలను మీ సేవా జిరాక్స్ సెంటర్‌లో అధిక ధరలకు విక్రయిస్తే సెంటర్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికైన వీణ

కెరమెరి, జనవరి 3: మండలంలోని సావర్‌ఖేడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛందంగా విద్యా బోధన చేస్తున్న కడేర్ల వీణ సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికైనట్లు అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే తెలిపారు. సావిత్రిబాయి పూల్లే జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న మహిళలకు ఈ నెల 7న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో అవార్డుల ప్రదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ యేడాది ఎంపిక చేసిన 36 మంది మహిళల్లో కడేర్ల వీణ ఉన్నారని, విదర్భకు చెందిన క్షత్రయ్ కోసరే మాలీ సమాజ్ నేత ఈ వార్డులను ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## యువకుడి అదృశ్యం

సిర్పూర్(టీ), జనవరి 3 : మండలకేంద్రంలోని బెస్తవాడ కాలనీకి చెందిన సాన తిరుపతి (33) అనే యువకుడు మంగళవారం అదృశ్యమయ్యాడు. ఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం..మండలకేంద్రానికి చెందిన సాన తిరుపతికి గత కోన్నేళ్ల నుంచి మతిస్థిమితం లేదు. మంగళవారం ఉదయం అమ్మ,నాన్నలు పొలం పనులకు వెళ్లగా, చెల్లెలు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లింది. దీంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో సాన తిరుపతి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. చెల్లెలు ఇంటికి వచ్చి చూసేసరికి తిరుపతి లేకపోవడంతో కుటుంబసభ్యులకు సమాచారం అందించింది. కుటుంబ సభ్యులు మంగళవారం రోజంతా వెతకగా, ఆచూకీ లభించలే దు. దీంతో తండ్రి సాన ఊశన్న బుధవారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. తప్పిపోయిన సాన తిరుపతి ఆకుపచ్చ రంగు షర్ట్, నలుపు రంగు ప్యాంట్ ధరించినట్లు పేర్కొన్నారు. ఆచూకీ లభించినట్లయితే సిర్పూర్(టీ) పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు.

## మహిళలు సమస్యలపై నిర్భయంగా సంప్రదించాలి

ఆసిఫాబాద్, జనవరి 3 : జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని ఎస్పీ కే.సురేశ్‌కుమార్ బుధవారం ప్రకటన లో తెలిపారు. మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీటిజింగ్, పోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్‌పై అవగాహన కార్యక్రమాల ద్వా రా జిల్లాలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2023 డిసెంబర్ నెల లో షీటీంలో 3 ఫిర్యాదులు నమోదు చేశామని, 96 హాట్‌స్పాట్స్ విజిట్ చేస్తూ,21 అవేర్నెస్ ప్రొగ్రామ్స్ ద్వారా విద్యార్థ